# రజతోత్సవ సభతో కార్యకర్తల్లో ఉత్సాహం


వర్ధన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేట, ఏప్రిల్ 28 : ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, ఆత్మ మాజీ అధ్యక్షుడు గోపాల్‌రావు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామాలు, పట్టణాల నుంచి ప్రజలు లక్షలాదిగా ఎల్కతుర్తి సభకు హాజరయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అప్రజాస్వామిక విధానాలతో ప్రజలు బీఆర్ఎస్‌నే రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడంతో పాటుగా రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రధానంగా రైతుల సంక్షేమం కోసం ఆయన విశేషంగా కృషి చేశారన్నారు. అలాగే ఎల్కతుర్తిలో జరిగిన సభను విజయవంతం చేసిన పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు సిలువేరు కుమారస్వామి, గోధుమల మధు, రాజమణి, అనిత, సురేశ్, శ్రీనివాస్, రవీందర్, సారంగపాణి, అశోక్, సుధాకర్, వీరస్వామి, కేదారి, రఫీక్, సంతోష్, సంపత్, నర్సయ్య, శ్రవన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**గులాబీ పండుగ సూపర్ సక్సెస్**

చెన్నారావుపేట : మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను చరిత్రలో నిలిచి పోయేలా ప్రజలు సూపర్ సక్సెస్ చేశారని బీఆర్ఎస్ మండల బాధ్యుడు బాల్నె వెంకన్న అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో సభకు తరలివెళ్లి విజయవంతం చేశారని తెలిపారు. ఈ మేరకు ప్రజలకు, కార్యకర్తలకు, ఉద్యమకారులకు, యూత్ నాయకులకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చినా విజయవంతం చేస్తామని తెలిపారు.

## వేసవి శిక్షణ శిబిరానికి దరఖాస్తుల ఆహ్వానం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 28 : మాధవ స్మారక సమితి హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించే బాల గోకులం వేసవి శిక్షణ శిబిరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. కాకాజీ కాలనీలోని వివేకానంద యోగా కేంద్రంలో మే 1 నుంచి 8 వరకు నిర్వహించే శిబిరానికి 5 నుంచి 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సమితి అధ్యక్షుడు కోదాటి సుధాకర్‌రావు సూచించారు. శిబిరంలో ఆధ్యాత్మిక, మానసిక, శారీరక, బౌద్ధిక, వ్యక్తిత్వ వికాసంపై అనుభవజ్ఞులైన విద్యానిపుణులు, ప్రత్యేక శిక్షకులతో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు 9440720624, 9849685002 నంబర్లకు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## మే 2న చెస్ పోటీలు

కాశీబుగ్గ, ఏప్రిల్ 28 : లక్ష్మీపురంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో వరంగల్ జిల్లా స్థాయి అండర్ 9, అండర్ 11 చదరంగం పోటీలను మే 2న నిర్వహించనున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలో గెలుపొందిన నలుగురు బాల బాలికలు మే చివరి వారం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు 9059522986 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## గోవిందాద్రి ఆదాయం రూ.3.78లక్షలు

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 28 : గోవింద రాజస్వామి ఆలయానికి రూ.3.78లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్ తెలిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీతో పాటు ఆంజనేయస్వామి, కాల భైరవ స్వామి, ఉత్సవమూర్తుల రథయాత్రలో ఏర్పాటు చేసిన హుండీలను సోమవారం దేవాదాయ శాఖ పర్యవేక్షకులు డీ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీవేంకటేశ్వర సేవా సమితి సభ్యుల సహకారంతో లెక్కించారు. ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరావు, ధర్మకర్తలు శారద, నాగరాజు, రామకృష్ణ, సత్యనారాయణ, ఎక్స్‌అఫీషియో సభ్యుడు లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే

చెన్నారావుపేట, ఏప్రిల్ 28 : మండలంలోని పలు గ్రామాల్లో మండల అధికారులు సోమవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహించించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో శ్రీవాణి, తిమ్మరాయిన్‌పహాడ్‌లో ఏఈ రణధీర్, ఎంపీవో శ్రీధర్ రాజు లబ్ధిదారుల ఇండ్లు, స్థలాలను పరిశీలించించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇచ్చిన నివేదిన ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా ఉందా? లేదా? అని పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

గీసుగొండ, ఏప్రిల్ 28 : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి సూచించారు. గ్రేటర్ 15వ డివిజన్ గొర్రెకుంట అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం ప్రీ స్కూల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంతో కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో టీచర్లు అనితాకుమారి, స్వరూపారాణి, పద్మ, మాలతి, జ్యోతి, ప్రియాంక పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సమ్మర్ స్పెషల్ ఆఫర్**

★ శ్రీశైలి బ్యూటీ పార్లర్ Only అడ్మిషన్ ఫీ 2,000/- with సర్టిఫికెట్ ఫ్రీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్స్ నేర్పించబడును. వెంటనే సంప్ర: Call Me: 9989060668.
NTW-15698

**WANTED**

★MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time / Part Time) కావలెను. Monthly Salary Rs. 15,000/-. Vidyarthi Computers. Cell: 6309013619
NTW-6586

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565


పోచమ్మమైదాన్ : ర్యాలీ నిర్వహిస్తున్న వాకర్స్

## ఉగ్ర దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 28 : జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి దేశాయిపేట నుంచి పోచమ్మమైదాన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. హత్యకు గురైనవారికి ఆత్మశాంతి చేకూరాలని కోరుతూ నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు చింతం సారంగపాణి, ప్రధాన కార్యదర్శి తాటిపర్తి రఘునాథరావు, ట్రెజరర్ కడారి భద్రయ్య, గౌరవ అధ్యక్షుడు చీర్ల మల్లారెడ్డి, కంకల సదానందం, గోనె సుదర్శన్, చీర్ల శ్రీనివాస్, సూరం ప్రభాకర్‌రెడ్డి, ఎర్రం ప్రభాకర్, నూనె వేణు ప్రసాద్, కొత్త నగేశ్, ఎంబాడి మల్లయ్య, అశోక్, ఈశ్వర్, రాజు, మధుసూదన్, యాదగిరి, నర్సింహారెడ్డి, చందర్‌రావు, శోభన్, అశోక్‌రావు పాల్గొన్నారు. అలాగే, గీసుగొండలో పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒద్యారపు శంకర్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కోఆర్డినేటర్ అలీ, రాజుకుమార్, రాజయ్య, కనకాచారి, మల్లయ్య, రఫీ, దయాకర్, లావణ్య, రాజు పాల్గొన్నారు.

## మొక్కలు సిద్ధం చేయాలి : మేయర్

వరంగల్, ఏప్రిల్ 28 : వన మహోత్సవంలో నాటేందుకు గ్రేటర్ కార్పొరేషన్ లక్ష్యానికి అనుగుణంగా నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె ఎల్లాపూర్‌లో బల్దియా నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా గ్రీన్ షేడ్ మ్యాట్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. పూలు, పండ్ల మొక్కలను ఎక్కువ సంఖ్యలో పెంచాలన్నారు. హెచ్‌వో రమేశ్ పాల్గొన్నారు.

## పంచాయతీ వాటర్ మన్ మృతికి నివాళి


నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నెక్కొండ, ఏప్రిల్ 28 : నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న కందిక యాకయ్య అనారోగ్యంతో మృతిచెందగా అతడి మృతదేహానికి సోమవారం బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సొసైటీ మాజీ చైర్మన్ మారం రాము, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కందిక విక్టోరియా మాణిక్యం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి యాకయ్య, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, మైనార్టీ నాయకులు మహ్మద్ ఖలీల్, మహ్మద్ మహబూబ్‌పాష పాల్గొన్నారు.

## నర్సంపేట టౌన్ సీఐ బదిలీ

నర్సంపేట, ఏప్రిల్ 28 : నర్సంపేట టౌన్ సీఐ డీ రమణమూర్తి వరంగల్ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం వరంగల్ సీసీఎస్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎల్ రఘు రానున్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా

నర్సంపేట, ఏప్రిల్ 28: బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి తహసీల్ అధికారులు భారీ జరిమానా విధించారు. పట్టణంలోని మల్లంపల్లి రోడ్డుకు చెందిన ఏలేటి కృష్ణ గతంలో నాటుసారా విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. కాగా సోమవారం అతడు మళ్లీ సారాను విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. బైండోవర్ నిబంధలను ఉల్లంఘించి సారాను విక్రయిస్తూ పట్టుబడిన కృష్ణను ఎక్సైజ్ ఎస్సై శార్వాణి ఆధ్వర్యంలో అరెస్టు చేసి తహసీల్దార్ రాజేశ్ ఎదుట హాజరుపర్చారు. దీంతో సదరు వ్యక్తికి రూ.50వేల జరిమానా విధించారు. దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## ముగ్ధుంపురంలో స్వచ్ఛభారత్ అభియాన్

నర్సంపేట, ఏప్రిల్ 28 : మండలంలోని ముగ్ధుంపురంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సోమవారం స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధుల్లో చెత్తాచెదారాన్ని తొలగించారు. మురికి గుంటలను శుభ్రం చేశారు. మండుటెండలో సైతం వలంటీర్లు పనిచేయడంపై గ్రామస్తులు వారిని అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రహీం పాషా, ప్రోగ్రాం ఆఫీసర్ అశ్విన్‌కుమార్‌పాల్గొన్నారు.

## ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి


రైల్వేస్టేషన్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న రైల్వే పోలీసులు

ఖిలావరంగల్, ఏప్రిల్ 28 : రైల్వే ప్రయాణికులు అప్రమత్తంగా ఉంటూ తన గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలని వరంగల్ ఆర్పీఎఫ్ సీఐ పీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దేశ వ్యాప్తంగా చేప్టిన భద్రత చర్యల్లో భాగంగా సోమవారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల బ్యాగ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రయాణికులకు భద్రతపై భరోసా కల్పించేందుకు స్టేషన్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగీల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనిస్తే వెంటనే ఆర్పీఎఫ్, జీఆర్పీ, రైల్వే సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. పేలుడు, మండే స్వభావం కలిగి వస్తువులను తరలించడం నేరమన్నారు. కిటికీ వద్ద కూర్చునే మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఎస్సై జీ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 136 దరఖాస్తులు

**అత్యధిక ఫిర్యాదులు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖవే**


కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

ఖిలావరంగల్, ఏప్రిల్ 28 : వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 136 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా రెవెన్యూశాఖకు చెందినవి 48, గృహ నిర్మాణశాఖకు చెందిన 43 ఉన్నాయి. నర్సంపేట మండలం కమ్మపల్లి చక్రంతండాకు చెందిన అజ్మీర సమ్మయ్య తన భార్య పేరు మీద ఉన్న 20 గుంటల భూమిని తన చిన్నకుమారుడు, కోడలు తమకు తెలియకుండా పాస్ బుక్ చేయించుకున్నారని, ఇదే విషయం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు విన్నవించాడు. అలాగే, ఇన్నర్‌రింగ్ రోడ్డులో భూములు కోల్పోయిన బాధితులు మరోసారి గ్రీవెన్స్‌లో అధికారులకు తమ గోడు వెల్లబోసుకున్నారు. పదేళ్లుగా భూములు తీసుకొని నష్ట పరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అలాగే, గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి సొంత జిల్లాలోనే సీటు కేటాయించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ వినతి పత్రం సమర్పించారు. కాగా, బాధితుల వద్ద స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, హౌసింగ్ పీడీ గణపతి పాల్గొన్నారు.

**ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ఇష్టారాజ్యం**

వర్ధన్నపేట : ఇందిరమ్మ పక్కా గృహాల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ నాయకుల ప్రమేయంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వర్ధన్నపేటకు చెందిన ప్రజా సంఘాల నాయకులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ జిల్లా అధ్యక్షుడు వల్లందాసు కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు భాస్కర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చ రాజు, బొట్ల రమేశ్ మాట్లాడుతూ ప్రజాధనంతో అమలు చేయనున్న ఇందిరమ్మ గృహాల పథకంలో అధికార కాంగ్రెస్ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అర్హులైన పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం గ్రామానికి 30కి మించకుండా గృహాలను మంజూరు చేస్తోందన్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు వారి కార్యకర్తలకే అవకాశం ఇస్తున్నారని ఆరోపించారు. అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన పేదలకు మాత్రమే పక్కా గృహాలను మంజూరు చేయాలని కోరారు.

# సమస్యల పరిష్కారానికే బల్దియా గ్రీవెన్స్

**గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే**


వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 28 : సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం కార్పొరేషన్‌లోని చాంబర్‌లో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. స్థానిక సమస్యలను గ్రీవెన్స్‌లో బాధితులు కమిషనర్ ముందు ఏకరువు పెట్టారు. కాలనీల్లో మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రోడ్లు, డ్రైనేజీలు లేవని వాపోయారు. గ్రీవెన్స్‌లో వినతులు ఇచ్చినా పరిష్కారం కావడం లేవని, పలుమార్లు గ్రీవెన్స్ చుట్టూ తిరగాల్సి వస్తున్నదని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. 13వ డివిజన్ ప్రగతినగర్‌లో రోడ్డు అక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. 10వ డివిజన్ రాజ్‌పుత్ వీధిలో కాల్వలు శుభ్రం చేయడం లేదని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. రాంపూర్‌లోని డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించాలని మడికొండ గ్రామ అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. డంపింగ్ యార్డు నుంచి వచ్చే విష వాయువులతో ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నామని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో పలుమార్లు వినతులు ఇచ్చినా స్పందన లేదని తెలిపారు. 22వ డివిజన్‌లోని వైష్ణవి అపార్ట్‌మెంట్ ముందు ఉన్న డబ్బాలను తొలగించాలని అపార్ట్‌మెంట్ వాసులు వినతిపత్రం అందజేశారు. కాశీబుగ్గ కోటిలింగాల గుడి వద్ద ప్రతి రోజు మున్సిపల్ ట్రాక్టర్లు వచ్చి సేకరించిన చెత్తను కాల్చి వేస్తున్నారని, విష వాయువులతో అనారోగ్యం పాలవుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. అనంతరం కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ.. గ్రీవెన్స్ వినతుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ గ్రీవెన్స్‌లో మొత్తం 115 వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 52, ఇంజినీరింగ్ విభాగం 20, ప్రజారోగ్య విభాగం 7, పన్నుల విభాగం 17, తాగునీటి సరఫరా 14. ఎలక్ట్రికల్స్ 2, సాధారణ విభాగం 3 వినతులు వచ్చాయి. గ్రీవెన్స్‌లో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్‌వో లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.


సాయి శివానికి అవార్డు అందజేస్తున్న త్రిపురనేని గోపీచంద్

## సాయి శివానికి యంగ్ టాలెంట్ అవార్డు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 28 : ఆల్ ఇండియా 11వ ర్యాంకు సాధించిన ఇట్టబోయిన సాయి శివాని తెలంగాణకు ఒక వజ్ర కిరీటం లాంటిదని శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ త్రిపురనేని గోపిచంద్ అన్నారు. వరంగల్ ములుగు రోడ్డులోని సప్తధామంలో ట్రస్ట్ తరుపున సోమవారం సాయి శివానిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన ఆమె తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ ఘనత సాధించిందన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ తరుపున యంగ్ టాలెంట్ అవార్డును ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, ఆమెకు నూతన వస్త్రాలతో పాటు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బండారు సాయి నారాయణ, సోమ రామయ్య, ఉమాశంకర్, ప్రొఫెసర్ విజయ్‌కుమార్, ఈవీ శ్రీనివాసరావు, అనితారెడ్డి పాల్గొన్నారు.

## కర్రెగుట్టలో దాడులు ఆపాలి

ఖిలావరంగల్/పోచమ్మమైదాన్, ఏప్రిల్ 28 : మధ్య భారతాన్ని ఇండియన్ గాజాగా మోడీ ప్రభుత్వం మార్చిందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అన్నారు. ఆపరేషన్ కాగర్‌ను నిలిపి వేసి, కర్రెగుట్ట ప్రాంతంలో దాడులను ఆపాలని కోరుతూ రాష్ట్ర కమిటీ మేరకు ఖిలావరంగల్‌లోని అమర వీరుల స్తూపం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో ప్రారంభించిన గ్రీన్ హంట్ మొదలు నేటి ఆపరేషన్ కగార్ వరకు అనేక మంది ఆదివాసీ ప్రజలను పోలీసు బలగాలు చంపేస్తున్నాయన్నారు. అక్కడున్న సహజ ఖనిజ సంపదను అంబానీ, అదానీలాంటి సామ్రాజ్యవాదులు, బహుళ జాతి కంపెనీలకు అప్పగించేందుకు ఈ నరమేధాన్ని కొనసాగిస్తున్నాయన్నారు. కర్రెగుట్టలో మావోయిస్టుల కోసం కొనసాగుతున్న కూంబింగ్‌ను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. మావోయిస్టు నేతలు శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, సుద్దాల వీరన్న, ఇనుముల కృష్ణ, ఎండీ అక్బర్, బండి చంద్రమౌళి పాల్గొన్నారు. కాగా, కగార్ ఆపరేషన్‌ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని భారతీయ ఖేత్ మాజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకనటలో డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా మావోయిస్టులను చర్చలకు పిలువాలని డిమాండ్ చేయడం స్వాగతించదగిన విషయమని తెలిపారు.


## భద్రకాళీ చెరువు పూడికతీతపై సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): వరంగల్ భద్రకాళీ చెరువు పూడికతీత పనులపై జలసౌధలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షించారు. భద్రకాళి చెరువులో పూడికను దశలవారీగా తొలగించాలని ఇప్పటికే నిర్ణయించి, టెండర్లను కూడా ఖరారు చేశారు. తాజాగా అందుకు సంబంధించిన పనులపై మంత్రి ఉత్తమ్‌కమార్‌రెడ్డి సమీక్షించారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్ట భద్రతా ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎస్ఏ) ఇటీవల అందజేసిన నివేదికపై నేడు (మంగళవారం) మీడియాకు సెక్రటేరియట్‌లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

## లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాడాలి

కాశీబుగ్గ/నర్సంపేట/నల్లబెల్లి, ఏప్రిల్ 28 : కార్మికులను కట్టు బానిసలుగా చేయాలనే లక్ష్యంతో బీజేపీ సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాడాలని ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం కాశీబుగ్గ చౌరస్తాలో సంఘం నాయకులు మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. మే 20న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అలాగే, నర్సంపేటలో కూడా మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ఎలుకంటి రాజేందర్, ఎండీ ఖాన్, వెంకట్‌స్వామి, రాజేందర్, రమేశ్, రంజిత్, శ్యాం, గొర్రె ప్రదీప్, మారపాక సుమన్, బరిగెల కుమార్, భిక్షపతి, సుదర్శన్, సాగర్, ప్రభాకర్, మొగిలి, సుధాకర్ పాల్గొన్నారు. అలాగే, మే 20న వరంగల్ వ్యవసాయ మార్కెట్‌ను బంద్ చేయాలని కార్యదర్శి జీ రెడ్యాకు వినతి పత్రం అందజేశారు. అలాగే, నల్లబెల్లిలోని రైస్ మిల్లులో హమాలీ కార్మికులతో ఏఐఎఫ్‌టీయూ (న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం మాట్లాడారు. కార్మికులు ప్రశాంత్, పిండి రాజు, ఈర్ల రవి, దేవరాజు, కోమాండ్ల రమేశ్, వైనాల రవి, జన్ను రవి, తాళ్లపెల్లి రవి, లింగమూర్తి, శేఖర్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

సంగెం, ఏప్రిల్ 28 : సంగెం గ్రామానికి చెందిన వల్లాల లింగమూర్తి ఇటీవల క్యాన్సర్‌తో మృతిచెందగా అతడి నిరుపేద కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దీంతో బాధిత కుటుంబం కోసం గ్రామానికి చెందిన పులి రాజశేఖర్ వాట్సాప్ గ్రూపులో దాతల ద్వారా రూ.31,828 సేకరించాడు. సోమవారం మృతుడి కుటుంబానికి వాటిని గ్రామస్తులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పులి రాజశేఖర్‌ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కందకట్ల నరహరి, గుండేటి కుమారస్వామి, గుండేటి బాబు, మాజీ ఎంపీటీసీ పులి వీరస్వామిగౌడ్, మాజీ ఉప సర్పంచ్ శరత్, గౌడ సంఘం అధ్యక్షుడు ఏపీఆర్, విజయ్‌ప్రకాశ్, చిన్న స్వామి, పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.



## పెద్దిని సుదర్శన్‌రెడ్డికి అభినందనలు

హనుమకొండ, ఏప్రిల్ 28: నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అభినందించారు. ఆదివారం ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల బృందంలో సభ్యుడు కాగా, సభ విజయవంతంలో భాగస్వాములైనందుకు వారు సభా వేదికపై పెద్దికి వారు అభినందనలు తెలిపారు.


మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఖానాపురం మండల నాయకులు

## పెద్ది, పోచంపల్లికి సన్మానం

ఖానాపురం, ఏప్రిల్ 28 : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం ఖానాపురం మండల నాయకులు వెంకట నర్సయ్య, మాజీ ఎంపీపీ ప్రకాశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. చరిత్రలో లిఖించే విధంగా మహ సభకు నాయకత్వం వహించి, కేసీఆర్ మన్ననలు పొందిన పెద్ది సుదర్శన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రజతోత్సవ సభ నిర్వహణ కోసం పెద్ది అహర్నిశలు కష్టపడి పని చేశారని తెలిపారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారని వివరించారు.

## పర్వతాల శివాలయంలో జీవంజి దీప్తి పూజలు


ఆలయంలో కుటుంబ సభ్యులతో జీవంజి దీప్తి

పర్వతగిరి, ఏప్రిల్ 28 : మండల కేంద్రంలోని ప్రసిద్ధ పర్వతాల శివాలయాన్ని అర్జున అవార్డు గ్రహీత, పారా ఒలింపిక్స్ విజేత జీవంజి దీప్తి సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ప్రాంగణంలో కొద్ది సేపు గడిపారు. ఈ సందర్భంగా దీప్తిని పూజారి, స్థానికులు సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నర్సంపేట/చెన్నారావుపేట/వర్ధన్నపేట, ఏప్రిల్ 28 : గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో పలు చోట్ల సోమవారం ప్రారంభించారు. నర్సంపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని మాధన్నపేట, ముత్తోజిపేట, లక్నెపల్లి, మదిర, మహేశ్వరం, కమ్మపల్లి, సర్వాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ రమణారెడ్డి ప్రారంభించారు. అలాగే, చెన్నారావుపేట మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరె కుమారస్వామి ప్రారంభించారు. అమీనాబాద్ సహకార సంఘం పరిధిలో చైర్మన్ మురహరి రవి, పాపయ్యపేట, తిమ్మరాయిన్‌పహాడ్, ఎల్లాయగూడెం, భోజెర్వు గ్రామాల్లో నోడల్ అధికారి విమల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వర్ధన్నపేట మండలంలోని చెన్నారం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేశ్‌ఖన్నా, ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య ప్రారంభించారు.

## ఫిట్‌నెస్ బస్సులను మాత్రమే వినియోగించాలి


పెట్రోల్ బంక్ పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ ఆర్ఎం మహేశ్

నర్సంపేట, ఏప్రిల్ 28 : ఆర్టీసీ బస్సులు 100 శాతం ఫిట్‌నెస్ కలిగి ఉండాలని, వాటిని మాత్రమే రవాణాకు వినియోగించాలని డిప్యూటీ ఆర్ఎం(మెకానికల్) మహేశ్ అన్నారు. సోమవారం నర్సంపేట ఆర్టీసీ డిపోలో బస్సుల ఫిట్‌నెస్‌ను ఆయన పరిశీలించారు. డిపో పరిసరాలను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. గ్యారేజీలో ఉన్న బస్సుల ఫిట్‌నెస్ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపొద్దన్నారు. ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. అలాగే, డిపో ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో నర్సంపేట డీఎం ప్రసూనలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ భవాని, డీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ట్యాంకర్ వద్ద నీళ్లు పట్టుకుంటున్న గ్రామస్తులు

## విశ్వనాథపురంలో తాగునీటి కటకట

గీసుగొండ, ఏప్రిల్ 28 : మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో తాగు నీరు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారంలో ఒకసారి మాత్రమే నల్లాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి మొదలైన నాటి నుంచి అధికారులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. గ్రామ పంచాయతీకి ఏటా అంగడి ద్వారా రూ.38 లక్షలు ఆదాయం వస్తున్నా గ్రామంలో తాగునీటి కష్టాలు మాత్రం తప్పడం లేదని చెబుతున్నారు. బావులను అద్దెకు తీసుకొని గ్రామస్తులు తాగునీరు అందించాలని గ్రామ సభలో మొత్తుకున్నా ఫలితం లేకుండా పోతుందని ఆరోపిస్తున్నారు. వారంలో ఒకసారి పంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీళ్లను అందిస్తున్నారు. ట్యాంకర్ వచ్చినప్పుడే నీళ్లు పట్టుకోవాలని అధికారులు చెబుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వేసవిలో నీళ్లకు ఇబ్బంది రాకుండా చూడాలని కోరుతున్నారు.

## అన్యాక్రాంతమవుతున్న సఫాయి ల్యాండ్

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 28 : ఎల్‌బీనగర్‌లోని సర్వే నెంబర్ 7, 199లో మున్సిపల్ సఫాయి ల్యాండ్‌ను కొంత మంది చదును చేసి ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని స్థానిక నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ రికార్డు ప్రకారం ఈ భూమి 1965 నుంచి సఫాయి ల్యాండ్‌గా కొనసాగుతోందని, ఈ విలువైన భూమి అన్యాక్రాంతమవుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే ఆక్రమణను ఆపకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పరమేశ్వర్, హరిశంకర్, నాగరాజు పాల్గొన్నారు.